క్లుప్తంగా

మెరిట్ విద్యార్థులకు సత్కారం



పోస్టల్ రిక్రియేషన్ క్లబ్ తరపున విద్యార్థులను సత్కరించిన తపాలా ఉద్యోగులు

మండపేట: ఈ ఏడాది టెన్త్ పరీక్షల్లో 600కి 568 మార్కులు సాధించిన తపాలా ఉద్యోగి కోటిపల్లి నారాయణరావు కుమారుడు కె.భాస్కర ఫణీంద్రను, ఫస్టియర్ ఇంటర్ పరీక్షల్లో 470కి 464 మార్కులు సాధించిన వాసంశెట్టి గోవిందు కుమార్తె జాహ్నవిని పోస్టల్ రిక్రియేషన్ క్లబ్ తరఫున పట్టణంలో శుక్రవారం అభినందించారు. మెయిన్ రోడ్డులోని హెడ్ పోస్టాఫీసులో వారిద్దరికీ రిటైర్డ్ పోస్టుమాస్టర్ టపా పుల్లేశ్వరరావు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలు కప్పి సత్కరించారు. అలాగే ఇదే పోస్టాఫీసులో పనిచేసే ఎండీ కరీముల్లా అనే ఉద్యోగి రంజాన్ దీక్షలు పూర్తిచేసుకుని అజ్మీర్ యాత్రకు వెళ్తున్న సందర్భంగా ఉద్యోగులంతా ఆయనకు అభినందనలు తెలిపారు. పోస్ట్ మాస్టర్ కె. జానకి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కొండపల్లి సూర్యనారాయణ, కేవీ నారాయణరావు, జి.వెంకట్రావు ఎండీఎం షరీఫ్, కె. ఈశ్వరరావు పాల్గొన్నారు.

సురక్షలో 257 మందికి వైద్య సేవలు



వెలంపాలెం సురక్ష శిబిరంలో వైద్య సేవలు అందిస్తున్న వైద్యురాలు

రామచంద్రపురం రూరల్: మండలంలోని వెలంపాలెంలో మహాత్మా జ్యోతీరావ్ పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో శుక్రవారం వైద్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ద్రాక్షారామ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ టీఎస్ఎస్ సందీప్‌నాయుడు, రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి చర్మ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ జి.సుశీల, జనరల్ సర్జన్ డాక్టర్ బి.సౌమ్య, కంటి వైద్య నిపుణులు అలీ 257 మందికి వైద్య సేవలు అందించారు. వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గర్భిణులు తీసుకోవాల్సిన పోషకాహారం, చిన్న పిల్లల పట్ల తీసుకోవాల్సిన రక్షణ చర్యల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ నార్ని గంగాధర్, హెచ్‌వీ వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ప్రసాదరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.20,232 విరాళం



దాత మేడేపల్లి ఐర-శ్రీద్రితిలకు స్వామి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ప్రధానార్చకుడు

అయినవిల్లి: అయినవిల్లి విఘ్నేశ్వరస్వామివారి ఆలయంలో అమలు చేస్తున్న నిత్యాన్నదాన పథకానికి అంబాజీపేటకు చెందిన మేడేపల్లి ఐర, శ్రీద్రితి రూ.10,116, ముమ్మిడివరానికి చెందిన గ్రంధి సాయి హృతిక్ రూ.10,116 విరాళం అందజేశారు. మొత్తం అన్నదాన పథకానికి రూ.20,232 విరాళం అందినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సొమ్మును దాతలు ఆలయ ప్రధానార్చకుడు అయినవిల్లి సూర్యనారాయణమూర్తికి అందజేశారు. దాతలు మేడేపల్లి ఐర, శ్రీద్రితి, గ్రంధి హృతిక్‌లకు ఆలయ ప్రధానార్చకులు, వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. దాతలను అభినందించారు.

మూడు నామినేషన్ల తిరస్కరణ

- దాఖలైన 16లో 13 ఆమోదం
- వైఎస్సార్ సీపీ, టీడీపీ, కాంగ్రెస్‌ల నుంచి ఒక్కొక్కటి తిరస్కరణ



నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు (ఫైల్)

కపిలేశ్వరపురం: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో ప్రధాన ఘట్టం ఆరంభమైంది. బరిలో నిలిచే అభ్యర్థుల లెక్క తేల్చే ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. నామినేషన్ల దాఖలుకు చివరి గడువు గురువారంతో ముగిసింది. మండపేట అసెంబ్లీ సెగ్మెంట్‌కు 16 మంది అభ్యర్థులు 25 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. వాటిలో సక్రమంగా లేని ముగ్గురి నామినేషన్లను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. వైఎస్సార్ సీపీ తరఫున నామినేషన్ వేసిన తోట పృథ్వీరాజ్, టీడీపీ తరఫున దాఖలు వేసిన వల్లూరి సాయికుమార్, కాంగ్రెస్ తరఫున వేసిన కామన సత్యవాణిల నామినేషన్లను తిరస్కరించారు. మిగిలిన 13 మంది నామినేషన్లను ఆమోదించారు. బరిలో నిలిచిన వారిలో వైఎస్సార్ సీపీ తరఫున ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, టీడీపీ తరఫున సిట్టింగ్ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, కాంగ్రెస్ తరఫున కామన ప్రభాకరరావు, బీఎస్పీ తరఫున గుర్రపు కొట్టియ్య, నవతరం పార్టీ తరఫున నందికోళ్ల రాజు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరఫున నల్లా చిన్నారావు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున సాదె డేవిడ్‌రాజు, స్వతంత్ర అభ్యర్థులుగా కోన సూర్యభాస్కరరావు, మార్ని సత్యనారాయణ, మందపల్లి రవి, రాయుడు శ్రీనివాస్, కోన వీరవెంకట సత్యనారాయణ, కోన శ్రీకృష్ణ ఉన్నారు. నామినేషన్లను ఉపసంహరణ గడువు ఈ నెల 29 వరకూ ఉంది.

2019ల్లో నామినేషన్లు తీరు ఇలా...

2019 సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ 2019 మార్చి 10న విడుదలైంది. మార్చి 18 నుంచి నామినేషన్లు స్వీకరించారు. ఏప్రిల్ 11న పోలింగ్ నిర్వహించారు. అప్పటి ఎన్నికల్లో 220 పోలింగ్ కేంద్రాల పరిధిలో 2,06,497 మంది ఓటర్లు ఉండగా వారిలో 1,01,344 మంది పురుషులు, 1,05,149 మంది మహిళలు, నలుగురు ఇతరులు ఉన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం 15 మంది 22 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. రాజకీయ పార్టీల వారు ఎనిమిది మంది, స్వతంత్రులు ఐదుగురు, డమ్మీ అభ్యర్థులుగా ఇద్దరు నామినేషన్లు వేశారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా అప్పటి ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్, టీడీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, జనసేన అభ్యర్థిగా వేగుళ్ళ లీలాకృష్ణ, కాంగ్రెస్ తరఫున కామన ప్రభాకరరావు, బీజేపీ తరఫున కోన సత్యనారాయణ, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున నల్లమిల్లి విజయభాస్కర రెడ్డి, జన జాగృతి తరఫున చీరట్ల రవికుమార్, టీడీపీ తరఫున వల్లూరి సాయికుమార్, కాంగ్రెస్ తరఫున కామన సత్యవాణి, స్వతంత్ర అభ్యర్థులుగా కోన సూర్య భాస్కరరావు, మార్ని సత్యనారాయణ, మందపల్లి రవి నామినేషన్లు వేశారు. కపిలేశ్వరపురం మండలం వల్లూరుకు చెందిన దాసి ఈశ్వరరావు, గుత్తుల శ్రీనివాస్, మండపేట రూరల్ పాలతోడుకు చెందిన ఏలేటి బులిరాజు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు. అయితే వాటిలో మూడు నామినేషన్లను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. జన జాగృతి అభ్యర్థి చీరట్ల రవికుమార్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. చివరకు 11 మంది ఎన్నికల బరిలో నిలిచారు.

పరిశీలన అనంతరం బరిలో 16 మంది

రామచంద్రపురం: నామినేషన్ల పరిశీలన అనంతరం రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 16 మంది అభ్యర్థులు పోటీకి అర్హత పొందినట్లు రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎస్.సుధాసాగర్ శుక్రవారం స్థానిక విలేకరులకు తెలిపారు. మొత్తం 21 మంది 32 నామినేషన్ల సెట్లను దాఖలు చేయగా స్క్రూటినీ అనంతరం అన్ని సక్రమంగానే ఉన్నట్లు ఆర్వో తెలిపారు. అయితే ప్రధాన పార్టీల అభ్యర్థులకు ప్రత్యామ్నాయంగా నామినేషన్లు దాఖలు చేశారని, ప్రధాన అభ్యర్థులు నామినేషన్లు ఆమోదం పొందడంతో నామినేషన్ల పరిశీలన సమయంలో ప్రత్యామ్నాయ అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించినట్లు ఆర్వో సుధాసాగర్ తెలిపారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్‌కు ప్రత్యామ్నాయంగా పిల్లి సుభాష్‌చంద్రబోస్, టీడీపీ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్‌కు ప్రత్యామ్నాయంగా వాసంశెట్టి లక్ష్మీసునీత, కాంగ్రెస్ అభ్యర్థి కోట శ్రీనివాసరావుకు ప్రత్యామ్నాయంగా కోట వరలక్ష్మి, బీఎస్పీ అభ్యర్థి మాతా రాణి సుబ్రహ్మణ్యంకు ప్రత్యామ్నాయంగా మాతా మంగాదేవి నామినేషన్లను తిరస్కరించినట్లు ఆర్వో ప్రకటించారు. వైఎస్సార్ సీపీ నుంచి పిల్లి సూర్యప్రకాశ్, టీడీపీ నుంచి వాసంశెట్టి సుభాష్, కాంగ్రెస్ నుంచి కోట శ్రీనివాసరావు, బీఎస్పీ నుంచి మాతా రాణి సుబ్రహ్మణ్యం, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ నుంచి జుత్తుక వెంకట్రావు, భారత చైతన్య యువజన పార్టీ నుంచి బర్ల శ్రీనివాసయాదవ్, స్వతంత్ర అభ్యర్థులుగా ఆకెళ్ల ముఖలింగరావు, కాటే సుబ్రహ్మణ్యం, కొయ్యా బంగారు బాబు, గుత్తుల పెదరాజు, చెక్కా సుజాత, మడికి చంద్రశేఖర్, సూర్యేంద్రనాథ్ బాబూజీ శ్రీగుత్తుల, బర్ల పార్వతీదేవి, యర్రంశెట్టి వీవీ సత్యనారాయణరామరాజు, లంక ప్రవీణ్‌కుమార్‌ల నామినేషన్లు సక్రమంగానే ఉన్నట్లు ఆర్వో ప్రకటించారు.

సువర్ణ రంగ సమస్యలు పరిష్కరిస్తా



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- వ్యాపారులు, తయారీదారుల ఉమ్మడి భేటీలో హామీ

మండపేట: పట్టణంలోని సువర్ణ వర్తక సంఘం, స్వర్ణకార సంఘం, కామాక్షీ సిల్వర్ వర్కర్స్ యూనియన్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని వైఎస్సార్ సీపీ మండపేట ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు హామీ ఇచ్చారు. ఈ మూడు సంఘాల సంయుక్త ఆత్మీయ సమావేశం శుక్రవారం స్థానిక బస్‌స్టాండ్ వద్ద గల సూర్యా కన్వెన్షన్ హాల్లో జరిగింది. ప్రముఖ గోల్డ్ మర్చంట్ సంకా శ్రీనివాస్ రంగా అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి తోట త్రిమూర్తులు ముఖ్య అతిథిగా హాజరై, ప్రసంగించారు. ఈ మూడు సంఘాలు పట్టణానికి ఎంతో పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చాయన్నారు. మండపేటలో నాణ్యమైన, ఖచ్చితమైన బంగారం దొరుకుతుందని గోదావరి జిల్లాల ప్రజలు విశ్వసిస్తూ ఉంటారన్నారు. వ్యాపారా వేళల్లో, దైనందిన జీవితంలో ఎన్నో ఒత్తిళ్లు ఈ సంఘ సభ్యులకు వస్తాయని వాటన్నింటినీ అధిగమించి తమ వృత్తి వ్యాపారాలను నిర్వహిస్తున్నారని త్రిమూర్తులు ప్రశంసించారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని ఆయన కోరారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతువిభాగం కార్యదర్శి రెడ్డి రాజబాబు, ప్రెసిడెంట్ జొన్నల భాస్కరరావు, కార్యదర్శి పేరపు భాస్కరరావు, గౌరవాధ్యక్షుడు సంకా బాబ్జి, జొన్నల వెంకటేశ్వరరావు, ప్రముఖ వ్యాపారి కొమ్ము రాంబాబు, పతివాడ రమణ, రౌతు రాజు, జొన్నల చంద్రశేఖర్, వెదురుపర్తి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతో మలేరియా నిర్మూలన

ఆలమూరు: ఆరోగ్య అవగాహన, ఆహారపు అలవాట్లు, పరిసరాల పరిశుభ్రతతోనే మలేరియా మహమ్మారి నిర్మూలన సాధ్యమని జిల్లా మలేరియా యూనిట్ అధికారి ఎస్.వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీల్లో గత మూడు రోజుల నుంచి నిర్వహించిన మలేరియా నిర్మూలన ముగింపు కార్యక్రమానికి శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా వైద్యారోగ్య శాఖ ఆదేశాల మేరకు పీహెచ్‌సీ వైద్యాధికారులు పి.భవానీశంకర్, డి.సువర్చలాదేవి, ఆర్.మల్లికార్జున్, డి.సాయికిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మలేరియా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో గ్రామాల వారీగా ఆరోగ్య, ఆశ సిబ్బంది పాల్గొని భారీ ర్యాలీలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యవంతం చేశారు.

ప్రజా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వండి



వల్లూరులో ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు ప్రచారం

- ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు
- వల్లూరు, నేలటూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

కపిలేశ్వరపురం: ఐదేళ్ల పాటు పేద, మధ్య తరగతి ప్రజలకు విశేషమైన సేవలందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ మండపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు కోరారు. మండలంలోని వల్లూరు, నేలటూరు గ్రామాల్లో శుక్రవారం ఆయన పార్టీ శ్రేణులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పాలన ప్రాధాన్యతను వివరించారు. ప్రచారంలో సర్పంచ్ కుక్కల వీరన్న, ఎంపీటీసీ సభ్యురాలు పెందుర్తి శిరీష, రుద్రాక్షుల వీరగౌరీ కుమారి, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీల అధ్యక్షులు చేంబ్రోలు వీరభద్రరావు, శనక్కాయల దొరబాబు, నాయకులు ముత్యాల సతీష్, కొప్పిశెట్టి రామ్‌కిశోర్, దేవళ్ళ రుద్రయ్య, పుట్టా సత్యనారాయణ, చల్లా వీర్రాజు, పెందుర్తి తేజ, చల్లా చిన్నబాబు, రుద్రాక్షుల శ్రీనివాస్, ఎల్లే గంగరాజు పాల్గొన్నారు.

చంద్రబాబు మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు



దుగ్గుదుర్రులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ తదితరులు

కాజులూరు: నమ్మించి మోసం చేయడం టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకి వెన్నతో పెట్టిన విద్య అని అయితే ప్రతిసారీ ఆయన మాటలు నమ్మి మోసపోయే స్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని రామచంద్రపురం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ అన్నారు. మండలంలోని దుగ్గుదుర్రు, దుగ్గుదుర్రు శివారు మేకలగరువు, రాచభంద, పల్లిపేటలలో శుక్రవారం వైఎస్సార్ సీపీ నాయకులు నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. అడుగడుగునా మహిళలు సూర్యప్రకాశ్ తదితర నాయకులకు హారతులు పడుతూ స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ 2019కి ముందు తన పాలనలో చంద్రబాబు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేశారని అందుకే ప్రజలు ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పారన్నారు. మహానేత తనయుడు జగన్ మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రలో ప్రజల సమస్యలను చూసి స్పందించి అధికారంలోకి వస్తే పేదలందరికీ పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందిస్తానని హామీ ఇచ్చారని నవరత్న పథకాలను ప్రకటించి తన పాలనలో 99 శాతం పథకాలను అమలు చేశారన్నారు. అయితే ప్రజలను వంచించి వారి ఓట్లు పొందేందుకు టీడీపీ నాయకులు తప్పుడు వాగ్దానాలతో మరోసారి వస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాత భారతి, మాజీ ఎంపీటీసీలు దంగేటి పద్మ, మాత నూకరావు పీఏసీఎస్ చైర్మన్ రేమళ్ళ చిట్టియ్యదొరా, పార్టీ నాయకులు పెంకే బీమన్న, పోతు శ్రీనివాసు, శెట్టిపల్లి బాబు, నరాళ నాగు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట



పట్టణంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న దివ్యశ్రీ

రామచంద్రపురం: దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని విధంగా వివిధ పథకాల ద్వారా రాష్ట్రంలోని మహిళలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో గత 58 నెలల పాలనలో మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్ద పీట వేశారని వైఎస్సార్ సీపీ అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ సతీమణి దివ్యశ్రీ, మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి పేర్కొన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ద్వారా గత 58 నెలల్లో జరిగిన మేలును వివరిస్తూ తిరిగి మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మద్దతు పలకాలని, ఈ పథకాలు అమలు కావాలంటే సీఎం జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలుపుతూ ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ వలంటీర్లు మళ్లీ ఇంటికి రావాలన్నా, సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా.. అవ్వా తాతలకు ఇంటికి ప్రతి నెలా ఒకటో తేదీ ఉదయాన్నే పింఛన్ అందాలన్న జగన్‌మోహన్ రెడ్డి తిరిగి సీఎంగా రావాలని, అందుకోసం ప్రతి వారు తమ ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి ఎమ్మెల్యే అభ్యర్థి సూర్యప్రకాశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కోలమూరి శివాజీ, కౌన్సిలర్లు కేతా శ్రీను, నల్లా అంజమ్మ, కేతా సుజాత, ఎం.సీతారామలక్ష్మి, వాడ్రేవు సాయిప్రసాద్, పెంటపాటి శ్రీను, పోతంశెట్టి గోపాలకృష్ణ, పిట్టా నాని, నాగిరెడ్డి ప్రసాద్, కొప్పిశెట్టి శ్రీను, పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూకాలమ్మ తీర్థం

మలికిపురం: మండలంలోని గూడపల్లిలో వెలసిన నూకాలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నెల 23వ తేదీ నుంచి ప్రారంభమైన ఉత్సవాలు మే నెల ఐదో తేదీ వరకూ జరుగుతాయని ఆయన అధికారులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో చేరుకున్న భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

తాగునీటి సమస్య నివారణకు చర్యలు తీసుకోవాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నాగమణి తదితరులు

కె.గంగవరం: వేసవి దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పంపన నాగమణి అన్నారు. మండల కేంద్రమైన కె.గంగవరం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఎండల ఉధృతి ఎక్కువగా ఉండడం వల్ల గ్రామాల్లో తాగునీటి సమస్య వచ్చే అవకాశం ఉందని అధికారులు ముందుగానే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆర్‌డబ్ల్యూఎస్, వైద్యశాఖ అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎక్కడైన సమస్య వస్తే వెంటనే దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే సమస్యను పరిష్కరిస్తామన్నారు. వైద్యశాఖ సిబ్బంది మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఎండలో తిరగకూడదని ఉదయం, సాయంత్రం సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. వడదెబ్బ తగలకుండా తరచుగా మంచినీరు, మజ్జిగ, కొబ్బరినీరు తీసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ సిబ్బందికి వడదెబ్బపై అవగాహన కల్పించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నారన్నారు. కాగా ఎలక్షన్ కోడ్ కారణంగా సభను సాదాసీదాగా నిర్వహించి ముగించారు. ఎంపీడీఓ ఎస్.శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు దూడల నాగేశ్వరరావు, నీతిపూడి మధుబాల, పలు గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తోటకు మద్దతుగా అర్తమూరులో ఇంటింటా ప్రచారం



అర్తమూరులో తోట త్రిమూర్తులుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న సర్పంచ్ అన్నపూర్ణ, భాస్కరరెడ్డి దంపతులు

మండపేట: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులుకు మద్దతుగా అర్తమూరు గ్రామంలో ఆ పంచాయతీ సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ, మండల మాజీ ఉపాధ్యక్షుడు విజయభాస్కరరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం గ్రామంలోని పెద నూతి చెరువు, పలు వార్డుల్లో పర్యటించారు. సంక్షేమ పాలన కొనసాగింపునకు, గ్రామాల అభివృద్ధికి సీలింగ్ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వారు కోరారు. ప్రచారంలో చిర్ల జయరామ్‌రెడ్డి, గొలుగూరి సందీప్‌రెడ్డి, నల్లమిల్లి రాంబాబు, కొండ సూరిబాబు, విత్తనాల లక్ష్మి, సత్తి వెంకటరెడ్డి, చిర్ల బుజ్జి, ద్వారంపూడి వీర్రెడ్డి, మండా నాగిరెడ్డి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఆత్మీయ సదస్సు విజయవంతం కోరుతూ..

మండలంలో దళిత నేతల ర్యాలీ

రాయవరం: మండపేట సూర్య ఫంక్షన్ హాల్లో ఈ నెల 28న నిర్వహించే దళితుల ఆత్మీయ సదస్సు విజయవంతం చేయాలని కోరుతూ దళిత నేతలు శుక్రవారం మండలంలో ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో దళిత నేతలు తవిటికి రత్నకుమార్, నీతిపూడి మధుబాబు, చుక్కా శేషు, సాదే రామ్మూర్తి తదితరులు ర్యాలీ చేశారు. కూర్మాపురం నుంచి ప్రారంభమైన ర్యాలీ మండలంలోని 12 గ్రామాల్లో సాగింది. వైఎస్సార్ సీపీ దళితు ఆత్మీయ సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ వారంతా దళితవాడల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా బొడ్డపాటి సురేష్‌కుమార్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా దళితుల జీవితాల్లో స్పష్టమైన మార్పు కన్పించిందన్నారు. జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా మాదిగ సామాజిక వర్గాన్ని గుర్తించి, బొమ్ము ఇజ్రాయేల్‌కు ఎమ్మెల్సీ ఇచ్చిన ఘతన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మండపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మాల సామాజిక వర్గానికి చెందిన నక్కా సింహాచలంకు ఇవ్వడం ద్వారా దళితులను గౌరవించారన్నారు. దళితులంతా ఏకతాటిపై నిలబడి మండపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి తోట త్రిమూర్తులు, అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి రాపాక వరప్రసాదరావులకు మద్దతు తెలిపి రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి బలపర్చాలని ఆయన దళిత సోదరులకు పిలుపునిచ్చారు. రాయవరంలో దళితనేతలకు సర్పంచ్ చంద్రమళ్ల రామకష్ణ, ఎంపీపీ నౌడు వెంకటరమణ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు పోలిమాటి సుధాకర్, వైఎస్సార్‌సీపీ నేత పడాల కుసుమహరనాధ్‌రెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు.



రాయవరంలో దళిత నేతల ర్యాలీకి స్వాగతం పలికి, నినాదాలిస్తున్న ఎంపీపీ వెంకటరమణ తదితరులు

సేవలను గుర్తుపెట్టుకుని ఓటేయండి

- వైఎస్సార్ సీపీ నేతలు పట్టాభి, రాజబాబు
- పట్టణంలోని నాలుగో వార్డులో ప్రచారం



మండపేట నాలుగో వార్డులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పడమర ఖండ్రికలో ఓట్లు అభ్యర్థిస్తున్న తోట బాబులు తదితరులు

మండపేట: కరోనా వేళ వైఎస్ జగన్‌హన్‌రెడ్డి ప్రభుత్వం అందించిన సేవలను ప్రజలు గుర్తుపెట్టుకొని, ఎన్నికల్లో ఓటు వేయాలని వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి కోరారు. ఆ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు మద్దతుగా శుక్రవారం పట్టణంలోని నాలుగో వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిచారు. పార్టీ వార్డు ఇన్‌చార్జ్ మీగడ శ్రీనివాస్, పార్టీ టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు ఆధ్వర్యంలో ఈ ప్రచారం జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి, యువనేత తోట పృథ్వీరాజ్‌లను వెంట బెట్టుకుని రాధాకృష్ణ, వేగుళ్ల వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా సాయం చేసిన జగన్‌కు ఈ ఎన్నికల్లో ఓటు వేసి, రుణం చెల్లించుకోవాలని కోరారు. వైఎస్సార్ సీపీ యువనేత పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఒక ఓటు తన తండ్రి తోట త్రిమూర్తులుకు, రెండో ఓటును అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావుకు ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులకు స్థానికులు పూల మాలలు వేసి ఘన స్వాగతం పలికారు. శాలువాలు కప్పి సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రచారంలో జంగమ కార్పొరేషన్ డైరెక్టర్ మీగడ శ్రీనివాస్, పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి చోడే శ్రీకృష్ణ, అయినవిల్లి రాజేష్, కాటా సత్తిబాబు, పసుమర్తి వెంకట్రావు, పీఎంపీ గణపతి, షేక్ అండ్ షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీఖాన్‌బాబా, నాయకులు అధికారి శ్రీనివాస్, పేపర్తి సత్యనారాయణ, లేగా వెంకన్న, గ్రంధి నమఃశివాయ తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం మండలంలో..

కపిలేశ్వరపురం: వైఎస్సార్ సీపీ మండపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులుకు మద్దతుగా ఆ పార్టీ నాయకులు శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు.వారు అంగర, పడమర ఖండ్రిక, తాతపూడి, టేకి, అద్దంకివారిలంక, కేదారిలంక గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తోట బాబులు, జెడ్పీటీసీ సభ్యుడు పుట్టపూడి అబ్బు, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, సర్పంచ్‌ల సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షుడు వీధి వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వాసా కోటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ నక్కా సింహాచలం, స్థానిక ప్రజాప్రతినిధులు జుత్తుక వెంకటలక్ష్మి, తిరునాతి ఆదిలక్ష్మి, అడ్డాల శ్రీనివాస్, మేడిశెట్టి దుర్గారావు, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పసలపూడి శ్రీనివాస్, దళిత నాయకులు మల్లిపూడి శివకుమార్, పాలింగి కిశోర్, పాలింగి శ్రీనివాస్, గూటం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ వంగా శ్రీనివాస్ పాల్గొన్నారు.